# యోవేలు 3వ అధ్యాయము

1 ఆ దినములలో, అనగా యూదావారిని యెరూషలేము కాపురస్థులను నేను చెరలోనుండి రప్పించు
కాలమున 2 అన్య జనులనందరిని సమకూర్చి, యెహోషాపాతు లోయలోనికి తోడుకొని పోయి, వారు ఆయా
దేశములలోనికి నా స్వాస్థ్యమగు ఇశ్రాయేలీ యులను చెదరగొట్టి, నా దేశమును తాము పంచుకొనుటనుబట్టి నా
జనుల పక్షమున అక్కడ నేను ఆ అన్యజనులతో వ్యాజ్యెమాడుదును. 3 వారు నా జనులమీద చీట్లువేసి,
వేశ్యకుబదులుగా ఒక బాలుని ఇచ్చి ద్రాక్షారసము కొనుటకై యొక చిన్నదానిని ఇచ్చి త్రాగుచు వచ్చిరి గదా? 4
తూరు పట్టణమా, సీదోను పట్టణమా, ఫిలిష్తీయ ప్రాంతవాసులారా, మీతో నాకు పనియేమి? నేను చేసినదానికి
మీరు నాకు ప్రతికారము చేయుదురా? మీరు నాకేమైన చేయుదురా? 5 నా వెండిని నా బంగారమును మీరు
పట్టుకొనిపోతిరి; నాకు ప్రియమైన మంచి వస్తువులను పట్టుకొనిపోయి మీ గుళ్లలో ఉంచుకొంటిరి. 6 యూదావారిని
యెరూషలేము పట్టణపువారిని తమ సరిహద్దులకు దూరముగా నివసింపజేయుటకై మీరు వారిని గ్రేకీయులకు
అమ్మివేసితిరి; మీరు చేసినదానిని బహు త్వరగా మీ నెత్తిమీదికి రప్పించెదను. 7 ఇదిగో మీరు చేసిన దానిని
మీ నెత్తిమీదికి రాజేయుదును; మీరు వారిని అమ్మి పంపివేసిన ఆయా స్థలములలో నుండి నేను వారిని రప్పింతును 8
మీ కుమారులను కుమార్తెలను యూదావారికి అమ్మివేయింతును; వారు దూరముగా నివసించు జనులైన
షెబాయీయులకు వారిని అమ్మివేతురు; యెహోవా సెలవిచ్చిన మాట యిదే. 9 అన్యజనులకు ఈ సమాచారము
ప్రకటన చేయుడి – యుద్ధము ప్రతిష్ఠించుడి, బలాఢ్యులను రేపుడి, యోధులందరు సిద్ధపడి రావలెను. 10 మీ
కఱ్ఱులు చెడగొట్టి ఖడ్గములు చేయుడి, మీ పోటకత్తులు చెడగొట్టి ఈటెలు చేయుడి; బలహీనుడు– నేను బలాఢ్యుడను
అనుకొనవలెను. 11 చుట్టుపట్లనున్న అన్యజనులారా, త్వరపడి రండి; సమకూడి రండి. యెహోవా, నీ పరాక్రమ
శాలురను ఇక్కడికి తోడుకొని రమ్ము. 12 నలుదిక్కులనున్న అన్య జనులకు తీర్పు తీర్చుటకై నేను యెహోషాపాతు
లోయలో ఆసీనుడనగుదును; అన్యజనులు లేచి అచ్చటికి రావలెను 13 పైరు ముదిరినది, కొడవలి పెట్టి కోయుడి;
గానుగ నిండియున్నది; తొట్లు పొర్లి పారుచున్నవి, జనుల దోషము అత్యధికమాయెను, మీరు దిగి రండి. 14 తీర్పు
తీర్చు లోయలో రావలసిన యెహోవాదినము వచ్చేయున్నది; తీర్పుకై జనులు గుంపులు గుంపులుగా
కూడియున్నారు. 15 సూర్యచంద్రులు తేజోహీనులైరి; నక్షత్రముల కాంతి తప్పిపోయెను. 16 యెహోవా సీయోనులో
నుండి గర్జించుచున్నాడు; యెరూషలేములోనుండి తన స్వరము వినబడజేయుచున్నాడు; భూమ్యాకాశములు వణకు
చున్నవి. అయితే యెహోవా తన జనులకు ఆశ్రయమగును, ఇశ్రాయేలీయులకు దుర్గముగా ఉండును. 17
అన్యులికమీదట దానిలో సంచరింపకుండ యెరూషలేము పరిశుద్ధ పట్టణముగా ఉండును; మీ దేవుడనైన
యెహోవాను నేనే, నాకు ప్రతిష్ఠితమగు సీయోను పర్వతమందు నివసించుచున్నానని మీరు తెలిసికొందురు. 18
ఆ దినమందు పర్వతములలోనుండి క్రొత్త ద్రాక్షారసము పారును, కొండలలోనుండి పాలు ప్రవహించును, యూదా
నదులన్నిటిలో నీళ్లు పారును, నీటి ఊట యెహోవా మందిరములో నుండి ఉబికి పారి షిత్తీము లోయను తడుపును. 19
ఐగుప్తీయులును ఎదోమీయులును యూదావారిమీద బలాత్కారముచేసి తమ తమ దేశములలో నిర్దోషులగు
వారికి ప్రాణహాని కలుగజేసిరి గనుక ఐగుప్తు దేశము పాడగును, ఎదోము దేశము నిర్జనమైన యెడారిగా ఉండును. 20

ఈలాగున నేను ఇంతకుముందు ప్రతికారము  చేయని ప్రాణదోషమునకై ప్రతికారము చేయుదును. 21 అయితే
యూదా దేశములో నివాసులు నిత్యముందురు,  తరతరములకు యెరూషలేము నివాసముగా నుండును, యెహోవా
సీయోనులో నివాసిగా వసించును.

# Joel 3

*God's judgments in the latter days.*

1 For, behold, in those days, and in that time, when I shall bring again the captivity of Judah and Jerusalem,

2 I will also gather all nations, and will bring them down into the valley of Jehoshaphat, and will plead with them there for my people and for my heritage Israel, whom they have scattered among the nations, and parted my land.

3 And they have cast lots for my people; and have given a boy for an harlot, and sold a girl for wine, that they might drink.

4 Yea, and what have ye to do with me, O Tyre, and Zidon, and all the coasts of Palestine? will ye render me a recompence? and if ye recompense me, swiftly and speedily will I return your recompence upon your own head;

5 Because ye have taken my silver and my gold, and have carried into your temples my goodly pleasant things:

6 The children also of Judah and the children of Jerusalem have ye sold unto the Grecians, that ye might remove them far from their border.

7 Behold, I will raise them out of the place whither ye have sold them, and will return your recompence upon your own head:

8 And I will sell your sons and your daughters into the hand of the children of Judah, and they shall sell them to the Sabeans, to a people far off: for the LORD hath spoken it.

*The extent of these judgments.*

9 Proclaim ye this among the Gentiles; Prepare war, wake up the mighty men, let all the men of war draw near; let them come up:

10 Beat your plowshares into swords and your pruninghooks into spears: let the weak say, I am strong.

[11]Assemble yourselves, and come, all ye heathen, and gather yourselves together round about: thither cause thy mighty ones to come down, O LORD.

[12]Let the heathen be wakened, and come up to the valley of Jehoshaphat: for there will I sit to judge all the heathen round about.

[13]Put ye in the sickle, for the harvest is ripe: come, get you down; for the press is full, the fats overflow; for their wickedness is great.

[14]Multitudes, multitudes in the valley of decision: for the day of the LORD is near in the valley of decision.

[15]The sun and the moon shall be darkened, and the stars shall withdraw their shining.

[16]The LORD also shall roar out of Zion, and utter his voice from Jerusalem; and the heavens and the earth shall shake: but the LORD will be the hope of his people, and the strength of the children of Israel.

[17]So shall ye know that I am the LORD your God dwelling in Zion, my holy mountain: then shall Jerusalem be holy, and there shall no strangers pass through her any more.

*The blessings the church shall enjoy.*

[18]And it shall come to pass in that day, that the mountains shall drop down new wine, and the hills shall flow with milk, and all the rivers of Judah shall flow with waters, and a fountain shall come forth out of the house of the LORD, and shall water the valley of Shittim.

[19]Egypt shall be a desolation, and Edom shall be a desolate wilderness, for the violence against the children of Judah, because they have shed innocent blood in their land.

[20]But Judah shall dwell for ever, and Jerusalem from generation to generation.

[21]For I will cleanse their blood that I have not cleansed: for the LORD dwelleth in Zion.